


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శుక్రవారం 23 మే 2025 పేజీలు 06

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్



## వన్యప్రాణులు, అడవులు అంతరించిపోవడానికి

# అధికారుల నిర్లక్ష్యమే కారణమా.....?

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని క్యాడర్ టైగర్ కారిడార్ నందు ఇటీవల అనుమానాస్పదంగా ఎన్నో అడవి జంతువులు మరణిస్తుండడం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది, మొన్న పెంచికలపేట మండలంలో వేటగాళ్లు విద్యుత్తు షాకు పెట్టి ఒక ఆడపులిని చంపి దాని చర్మం, గోర్లు ,దవడలు. తీసుకొని పులి శవాన్ని పూడ్చి పెట్టారు. గతంలో కూడా ఎన్నో పులులను విషపూరిత ఆహారము పెట్టి చంపారనే ప్రచారం. ( వివరాలు 2లో )

### మహనీయుల చరిత్రను

## భావితరాలకు అందించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,మే 22, సూర్య మేజర్ న్యూస్ :**

మహనీయుల చరిత్రను, వారి త్యాగాలను భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన



భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు సజీవన్, వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి హాజరై భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నగారిన వర్గాల శ్రేయస్సు కోసం కృషి చేసిన దీన జన బాంధవుడు భాగ్యరెడ్డి వర్మ అని అన్నారు. దళిత ఉద్యమ పితామహుడు, సంఘ సంస్కర్త, దళిత వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ అని, సమాజంలో దళితుల చైతన్యం కోసం విశేష కృషి చేసిన మహనీయుడు అని అన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఉద్యమించిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, మహానుభావులు ఆచరించి చూపిన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### దళితుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,మే 22, సూర్య మేజర్ న్యూస్ :**

దళితుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో



ఏర్పాటుచేసిన భాగ్యరెడ్డి వర్మ జయంతి కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్, అధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం భాగ్యరెడ్డి వర్మ విశేష కృషి చేశారని అన్నారు. బాల్య వివాహాలు, అంటరానితనం,దేవదాసి,జోగిని వ్యవస్థలను రూపుమాపేందుకు పోరాటం చేశారని తెలిపారు. దళిత ఉద్యమ పితామహుడుగా, సంఘసంస్కర్తగా భాగ్యరెడ్డి వర్మ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, సమాజంలో దళితుల చైతన్యం కోసం అహర్నిశలు శ్రమించారని తెలిపారు.మహానుభావుల జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, మహనీయుల చరిత్ర, త్యాగాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. దేశ భవిష్యత్తు, ప్రజల సంక్షేమం కోసం మహనీయులు ఆచరించిన మార్గాలను భావితరాలకు అందిస్తూ ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అకాల వర్షాలతో

## తడిసి ముద్దయిన వరి ధాన్యం

### - తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్- అధికారుల నిర్లక్ష్యంతో కొనుగోలులో జాప్యం, లారీలు రాక రైతుల అవస్థలు

**సోన్, సూర్య మేజర్ న్యూస్:**



మండలంలోని ఆయా గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గత రెండు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలతో వరి ధాన్యం తడిసి ముద్దయింది. ఆరు కాలం పండించిన వరి ధాన్యం అకాల వర్షంతో తడవడంతో రైతులు అవస్థలు పడాల్సిన అవసరం వచ్చిందని, తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడం వల్లే కొనుగోలులో జాప్యం జరుగుతుందని, ఆయా కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన సంచులను లారీలు రాకపోవడంతో రైస్ మిల్లులకు తరలించడం జాప్యం జరుగుతుందని, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, నాయకులు రైతుల బాధలు పట్టించుకోవడంలేదని, ఇకనైనా అధికారులు స్పందించి తడిచిన వరి ధాన్యాన్ని ఎలాంటి తరుగు లేకుండా కొనుగోలు చేయాలని, లారీలు వచ్చేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని, త్వరగా కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### మాదాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహసిల్దార్

మాదాపూర్ గ్రామంలో గల వరి కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ మల్లేష్ సందర్శించారు. ఆయన రైతులతో మాట్లాడుతూ రైతులు ఎవరు బాధ పడవద్దని, తడిసిన వరి దాన్యాన్ని కూడా గోలు చేసేట్లు చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే లారీలు త్వరితగతిన వచ్చేట్లు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాబోయే రెండు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



### వర్షాకాలం వరద ముప్పు నివారణకు చర్యలు

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్,22మే,సూర్య మేజర్ న్యూస్ :**

వర్షాకాలంలో వరద ముప్పును నివారించేందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు జి.ఎన్.ఆర్ కాలనీ సమీపంలోని చెక్‌డ్యామ్ ఎత్తును తాత్కాలికంగా తగ్గించారు. గత సంవత్సరం జరిగిన భారీ వర్షాల నేపథ్యంలో చెక్‌డ్యామ్ పూర్తిగా నిండిపోవడంతో అదనంగా వచ్చిన నీరు కాలనీలలోకి ప్రవహించి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ సంబంధిత నీటిపారుదల, పురపాలక, రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వర్షాకాలానికి ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారుల సమన్వయంతో పనులు చేపట్టి చెక్‌డ్యామ్ ఎత్తును తగ్గించగా,



వర్షపు నీరు సమర్థవంతంగా ప్రవహించి దిగువ ప్రాంతాలకు చేరకుండా ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు వర్షాకాలంలో ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఎలాంటి అత్యవసర పరిస్థితులకు తక్షణ స్పందన ఇవ్వడానికి ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా యంత్రాంగం వెల్లడించింది.

## వన్యప్రాణులు, అడవులు అంతరించిపోవడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమా ?

**కాగజ్నగర్, మే 22 , సూర్య మేజర్ న్యూస్:**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని క్యాడర్ టైగర్ కారిడార్ నందు ఇటీవల అనుమానాస్పదంగా ఎన్నో అడవి జంతువులు మరణిస్తుండడం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది, మొన్న పెంచికలపేట మండలంలో వేటగాళ్లు విద్యుత్తు షాకు పెట్టి ఒక ఆడపులిని చంపి దాని చర్మం, గోర్లు ,దవడలు. తీసుకొని పులి శవాన్ని పూడ్చి పెట్టారు. గతంలో కూడా ఎన్నో పులులను విషపూరిత ఆహారము పెట్టి చంపారనే ప్రచారం. కానీ ఇలా మూగజీవాల మృతికి కారకులెవరని ప్రజలు చర్చించుకుంటున్నారు. స్థానిక అటవీశాఖ అధికారులు జంతువుల మరణాలతో మా పర్యవేక్షణ లోపం ఏమీ లేదని ఇదంతా కరెంటు డిపార్ట్మెంట్ వారి వల్లనే జరుగుతుందని అనవసరంగా అటవీ ప్రాంతంలో కరెంటు లైన్ ఇచ్చారని మేము అడవి గుండా కరెంటు. వైర్లు, పోల్లు, లైన్లు వేయవద్దని నోటీసులు ఇచ్చినా కూడా వారు వినలేదని ఈ మూగజీవాల హత్యలు వారి నిర్వాహకమేనని తమ విధి నిర్వహణలో లోపం ఏది లేదని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు, మరి ఎంతోమంది వాచర్లు, బీట్ ఆఫీసర్లు గ్రౌండ్ లెవెల్ లో రాత్రిపూట పెట్రోలింగ్ చేస్తే ఇలాంటి వేటగాళ్లకు, స్మగ్లర్లకు చెక్ పెట్టొచ్చని విధి నిర్వహణలో పర్యవేక్షణ లోపం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ స్పాన్సర్ స్కీం,( సి ఎస్ ఎస్.) ద్వారా, కాంపెన్సేటరీ ఆఫోర్ స్టేషన్ ఫండ్ మేనేజ్మెంట్ అండ్ ప్లానింగ్ అథారిటీ ( కంప ) ద్వారా, తెలంగాణ కొరకు హరితహారం (టికె హెచ్ హెచ్) ద్వారా వన్యప్రాణుల, అటవీ సంరక్షణ కొరకు ప్రతి సంవత్సరం మన జిల్లాకు ఎన్ని నిధులు వస్తున్నాయి? ఆ నిధులను ఏ రూపకంగా ఖర్చు చేస్తున్నారు? మరి ప్రభుత్వాలు లెక్కలేనంతగా నిధులు విడుదల చేస్తూ వాహనాలు, డ్రైవర్లు, వాటికి అయ్యే ఖర్చు భరిస్తూ అటవీ సంపదను కాపాడాలని శ్రద్ధ చూపిస్తున్నా , కాగజ్నగర్ డివిజన్లో అడవులు అంతరించిపోతున్నాయి,వన్య ప్రాణులను చంపుతున్నారు. కాగజ్నగర్, కర్జల్లి, బెజ్జూర్ రేంజ్ లలో రెగ్యులర్ రేంజ్ ఆఫీసర్లు లేనందున , ఒక రేంజ్ ఆఫీసర్ కు అదనంగా ఇంకో రేంజ్ ను బాధ్యతలు అప్పజెప్పడంతో వారు రెండు రేంజ్ లను చూసుకోవడం ఇబ్బందిగా మారగా ఇదే అదనుగా భావించిన కొందరు వేటగాళ్లు, స్మగ్లర్లు అటవీ సంపదను మూగజీవాలను



అంతమొందిస్తున్నారు, అటవీ ప్రాంతంలో పులి తిరుగుతున్నది అంటే భయానికి ఎవరు ఏ స్మగ్లర్లు, వేటగాళ్లు అడవిలోనికి వెళ్లడానికి భయపడతారు, కానీ ఇక్కడ పులులను అంతమొందిస్తే అడవులను ఏదేచ్ఛగా తమ స్వప్రయోజనాలకు ఉపయోగించుకోవచ్చు అని భావించి పులులను చంపుతున్నారని ప్రజలు అనుకుంటున్నారు, ఈ విషయంలో అటవీ అధికారులు శ్రద్ధ చూపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి,వాచర్లు,బీట్ ఆఫీసర్లు ,రేంజ్ ఆఫీసర్లు సరిగ్గా డ్యూటీ చేయలేకపోవడం వలననే వీరిని ఉన్నతాధికారులు పర్యవేక్షించకపోవడం వల్లనే ఈ అనర్ధాలకు కారణమవుతున్నాయని చర్చించుకుంటున్నారు. ఒక కాగజ్నగర్ క్యాడర్ డివిజన్లోనే వన్యప్రాణులను ఏదేచ్ఛగా చంపుతూ కలపను స్మగ్లింగ్ చేస్తున్నారని దానికి కొందరు అధికారుల అండదండలు కూడా ఉన్నాయని గుసగుసలాడుకుంటున్న జనం. గత 50 సంవత్సరాలుగా టేకు, బొంబు వివిధ రకాల వృక్షజాతులు, ఎన్నో రకాల అడవి జంతువులు ఈ అటవీ ప్రాంతంలో ఉండేవి ఒకప్పుడు ఈ కాగజ్నగర్ డివిజన్లో రాజా రమణారెడ్డి అనే ఒక ఎఫ్ డి ఓ ఉండేవాడు ఆయన వృక్ష సంపదను, జంతువులను, అటవీ భూములను ఉన్న కొద్దిమంది సిబ్బందితో కలిసి శ్రద్ధగా మారూమూల అడవులను అభివృద్ధి చేశాడు,కాపాడాడు. కానీ ఇప్పుడు వచ్చిన యువ అధికారులు అన్ని రకాల సదుపాయాలు ఉన్నా పూర్తిగా అడవులను రక్షించడంలో విఫలమవుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సువర్ణ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, సంబంధిత ఉన్నతాధికారులు, నాయకులు స్పందించి పర్యావరణాన్ని, అటవీ సంపదను, వన్యప్రాణులను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

---





● రైతు కష్టాన్ని ఎవరికి నచ్చిన విధంగా వారు దోచేస్తున్నారు ● వర్ష ప్రభావంతో బస్తాకు రెండు నుంచి 6 కిలోల వరకు అదనపు తూకం వేస్తున్న వైనం ● హమాలీల రేటు అమాంతం పెంపు ● లారీల కొరత సాకుగా చూపుతూ బస్తాకు రెండు రూపాయల నుంచి ఆరు రూపాయల వరకు వసూలు

### బస్తాకు రెండు రూపాయలు ఇస్తేనే

## లారీ కదులుతుంది

**సారంగాపూర్,ఏప్రిల్ 23,సూర్య మేజర్ న్యూస్**
ప్రభుత్వాలు ఎన్ని మారిన రైతుల దుస్థితి మారడం లేదు కొనుగోలు కేంద్రాలలో రైతు ధాన్యాన్ని అమ్ముకునేందుకు అపపసోపాలు పడవలసి వస్తుంది.వరి కొనుగోలు కేంద్రానికి వచ్చిన నుండి రైస్ మిల్లుల వరకు చేరేంతవరకు ఎవరికీ నచ్చిన విధంగా వారు రైతుని దోచేస్తున్నారు.అకాల వర్షాలతో ఇప్పటికే నిండా మునిగిన రైతుని కొనుగోలు కేంద్రాలలో కటింగ్ పేరుతో అధిక తూకం వేస్తూ రైతు నడ్డి విరుస్తున్నారు. మండలంలోని కొన్ని కేంద్రాలలో రైస్ మిల్లర్లు కటింగ్ చేస్తున్నారంటూ 40 కిలోల సంచికి ఒక కేజీ నుంచి 6 కేజీల వరకు కటింగ్ చేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ధాన్యం తడిసిందని మ్యాచర్ రావడం లేదంటూ ధాన్యంలో తప్ప ఉందంటూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కటింగ్ చేస్తున్నారు.వర్ష ప్రభావాన్ని సాకుగా చూపిస్తూ లారీల వారు కూడా ఒక సంచికి ఒక రూపాయి 50 పైసల నుండి 6 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. డబ్బులు ఇస్తేనే లారీలో ఎక్కిస్తామవడంతో చేసేదేమీ లేక రైతులు డబ్బులు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. హమాలీలు కూడా ఇదే అదునుగా భావిస్తూ దాదాపుగా సంచికి 20 రూపాయల నుంచి 25 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు.ప్రశ్నిస్తే తమ ధాన్యాన్ని కొనుగోలు చేస్తారో లేదో అని అధిక తూకం వేసినా కూడా కొనుగోలు కేంద్రాల నిర్వహకులని ఏమీ అనలేక పోతున్నామని రైతులు వాపోతున్నారు.సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాలను సందర్శించి అధిక తూకం వేయకుండా,కటింగ్ లేకుండా,లారీలకు అదనపు డబ్బులు చెల్లించకుండా ఉండేదుకు చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

### ప్రభుత్వాలు రైతన్నలపై నిర్లక్ష్యం
### -బిజెపి మండల అధ్యక్షుడు కాల్వ నరేష్



ప్రభుత్వాలు రైతన్నలపై నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నాయని,కొనుగోలు వెంగవంతం చేసి ఎటువంటి కటింగ్ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు నిర్వాహకులకు మరియు రైస్ మిల్లర్ లను అధికారులు ఆదేశించాలని, లారీల కొరత లేకుండా చూడాలని, అదనపు డబ్బులు వసూలు చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోకపోతే రైతుల పక్షాన నిరసన కార్యక్రమలు చేస్తామని బిజెపి మండల అధ్యక్షుడు కాల్వ నరేష్ అన్నారు.

---

## వరి ధాన్య కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

**మామడ,21మే, సూర్య.మేజర్ న్యూస్ :**
వరి ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా. మామడ మండలం. పొన్కల్ గ్రామభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గురువారం తడిసిన వరిధాన్యం కొనుగోలు చేయాలని ఐకెపి కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు



కేంద్రాల. వద్ద రైతులు పడిగాపులు పడాల్సి వస్తుందని,సకాలంలో వరిధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వలన అకాల వర్షాలకు ధాన్య తడిసిపోతున్నదని వెంటనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు అధికారులను డిమాండ్ చేశారు.

## ఘనంగా అంతర్జాతీయ జీవవైవిద్య దినోత్సవం

**సారంగాపూర్,ఏప్రిల్ 23,సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని చించోలి (బి), అర్బన్ పార్క్ లో అంతర్జాతీయ జీవ



వైవిధ్య దినోత్సవన్ని ఘనంగా నిర్వహించినట్లు సారంగాపూర్ మండల ఉప అటవీ క్షేత్ర అధికారి నజీర్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ పార్కులో మొక్కలు నాటినట్లు మొక్కల మనగడతోనే జీవవైవిద్యం సాధ్యమని మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల ఉప అటవీ క్షేత్ర అధికారి నజీర్ ఖాన్,ఎఫ్ఎస్ఓలు రషీద్,వేణుగోపాల్,ఫరూక్ అలీ ఖాన్,ఎఫ్బిఓలు భీమేష్,సంతోష్,సంధ్య,స్రవంతి,మీనా తదితరులు పాల్గొన్నారు.

## బోధనా నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలి
### - ఆర్జేడీ సత్యనారాయణ

**దస్తురాబాద్, మే 22 సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వ ఉపాధ్యాయులందరూ తమ బోధన నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకోవాలని విద్యాశాఖ వరంగల్ ఆర్జేడీ కె.సత్య నారాయణరెడ్డి కోరారు.గురువారం మున్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణకు హాజరై, ప్రత్యక్షంగా పరిశీలించి మాట్లాడారు. అయిదు రోజులపాటు జరగనున్న తరగతులకు ప్రతి ఒక్కరూ తప్పక హాజరుకావాలని సూచించారు. నిత్య విద్యార్థుల్లా ప్రస్తుత కాలానికి అనుగుణంగా బోధనలో మార్పులు చేసుకోవాలని చెప్పారు. డీఆర్పీలు చెప్పేవాటిని ఆలకించి, అమలుచేయాలని సూచించారు.ఇందులో మండల విద్యాధికారి గంగాధర్, ఉపాధ్యాయులు, సి ఆర్ పి లు, ఈ ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.



---

## శుద్ధ జల కేంద్ర నిర్మాణానికి భూమి పూజ

**రెబ్బెన, మే22, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి ఏరియా రెబ్బెన మండలం గోలేటి గ్రామంలో సింగరేణి సిఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న శుద్ధ జల కేంద్రం నిర్మాణానికి జనరల్ మేనేజర్ ఎం విజయ భాస్కర్ రెడ్డి గురువారం భూమి పూజ చేశారు. గతంలో గ్రామంలో సింగరేణి సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామస్థులు జిఎం కు చూపించారు. ఈ సందర్భంగా జిఎం ఎం విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి (సిఎస్ఆర్ కార్పోరేట్ సామాజిక బాధ్యత ) నిధులు 9 లక్షల తో గంటకు ఐదు వందల లీటర్ల సామర్థ్యం గల శుద్ధ జల కేంద్రం (ఆర్ ఓ ప్లాంట్) ను నిర్మిస్తున్నామని అన్నారు. గ్రామస్థులు సింగరేణి అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. పనులు త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు సిఅండ్ఎండి ఎన్ బలరాం , జిఎం ఎం విజయ భాస్కర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, డీజీఎం (సివిల్) మదీనా భాష, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్, ఈ ఈ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్ యువ వికాసంలో

## అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,మే 22,సూర్య మేజర్ న్యూస్ :**

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్



(స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి/ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి లక్ష్మీనారాయణ, షెడ్యూల్ కులాల సహకార సంస్థ ఈ. డి., లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వరి జోషి లతో కలిసి రాజీవ్ వివా వికాసం పథకం సంబంధిత వెరిఫికేషన్, బ్యాంక్ సిబిల్ స్కోర్ పరిశీలన ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఇందులో భాగంగా పథకం కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. అభ్యర్థుల సివిల్ స్కోర్ పరిశీలనలో బ్యాంకర్లు నిబంధనలను పాటించాలని తెలిపారు.

అనంతరం మండలంలోని గుండి గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించి పనుల పురోగతిపై సమీక్షించారు. గ్రామంలో ప్రత్యేక నిధుల క్రింద మంజూరైన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు



కల్పించాలని తెలిపారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎలాంటి సమస్యలు తలెత్తిన అధికారుల సమన్వయంతో వెంటనే పరిష్కరించాలని తెలిపారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని అన్నారు. స్థానిక గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల స్థాయి అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారుల సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల స్థాయి అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బైక్ పై వెళ్తున్న దంపతులపై చెట్టు విరిగిపడి భార్య మృతి

## భర్తకు గాయాలు : ఎస్సై రాజ వర్ధన్

**జన్నారం, మే 22, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం మహ్మదాబాద్ సమీపంలో బుధవారం రాత్రి బైక్ పై వెళుతున్న దంపతులపై చెట్టు విరిగిపడి భార్య శనిగరపు సునీత తలకు తీవ్ర గాయాలు కాగా భర్త జగన్ కాలుకు గాయాలు కాగా హుటాహుటిన వారి బంధువులు లక్షెట్టిపేట ఆసుపత్రికి తరలించగా సునీత మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని ఎస్సై రాజా వర్ధన్ తెలిపారు. గాయాలకు గురైన భర్త జగన్ ను మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. దండేపల్లి మండలం వెంకటాపూర్ కు చెందిన ఈ దంపతులు కడెం మండలం లింగాపూర్ లో బంధువుల పెళ్లికి వెళ్లి ఇంటికి వెళుతుండగా మహమ్మదాబాద్ గ్రామ సమీపముకి వచ్చేసరికి గాలివాన కారణంగా రోడ్డు పక్కన గల చెట్టు వీరిపై పడడంతో సునీత తలకు బలమైన గాయం అయిందని అలాగే ఆమె భర్త జగన్ కాలుకు గాయాలు కాగా బంధువులు ఆటోలో ఆసుపత్రికి తరలించారని తెలిపారు. మృతురాలు సునీత తండ్రి చెవులమద్ది శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

రైతులు ఎలాంటి

## ఆందోళన చెందవద్దు

### - ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**ఖానాపూర్ ,22మే,సూర్య మేజర్ న్యూస్ :**

నిన్న కురిసిన భారీ వర్షం కారణంగా ఖానాపూర్ మార్కెట్‌యార్డ్‌లో తడిసిన ధాన్యాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, శాసనసభ్యులు వెద్మ బొజ్జు పటేల్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి రైతులు నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. వర్షంతో ధాన్యం తడవడంతో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కోరారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు నష్టపోకుండా తగిన చర్యలు తీసుకుంటామని



హామీ ఇచ్చారు. అధిక తూకం తో కొనుగోళ్లు జరిపితే సంబంధిత నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధాన్యం శు భ్రపరిచి, ఎండబెట్టే ఏర్పాట్లు చేయాలని, కొనుగోళ్లను వేగవంతం చేసి వెంటవెంటనే మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఎంఎల్ఏ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, వర్షాలతో ధాన్యం తడవడం బాధకరమని, కొనుగోళ్లను వేగవంతం చేయాలనీ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం పూర్తిగా రైతుల పక్షాన నిలుస్తుందని తెలిపారు. అధిక తూకాలు వేయడం, తక్కువ ధరలకు కొనుగోలు చేయడం వంటి పరిస్థితులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్‌యార్డ్‌లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకల్యాణి, సివిల్ సప్లై డి ఎం సుధాకర్, తహసీల్దార్ సుజాత, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

**నిర్మల్,22మే,సూర్య మేజర్ న్యూస్ :**

దళిత మహిళలు, విద్యార్థుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మహనీయుడు ఎం.భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతి వేడుకలను గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దళితుల అభ్యున్నతికి, ముఖ్యంగా దళిత మహిళల విద్యాభివృద్ధికి భాగ్యరెడ్డి వర్మ చేసిన కృషి అపూర్వమన్నారు. ఆయన స్థాపించిన బాలికల పాఠశాలలు, విద్యాసంస్థలు దళితులకు వెలుగుల పతాకంగా నిలిచాయని కొనియాడారు. మహనీయుల జయంతులను అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని, వారి ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. వీటి



ద్వారా యువతలో సమాజ సేవా స్ఫూర్తి పెంపొందుతుందని అభిప్రాయపడ్డారు. వర్మ ఆశయాలను నెరవేర్చే దిశగా చొరవ చూపాల అదనపు కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అభివృద్ధి శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాస్,శంకర్, మోహన్ సింగ్, నరసింహా రెడ్డి, దళిత సంఘాల నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**చింతలమానేపల్లి, మే 22, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని డబ్బా ఎక్స్ రోడ్ గ్రామానికి చెందిన లెండుగురే వసంత్ అనారోగ్యంతో మృతి చెందదాంతో భార్య ఇద్దరు పిల్లలు దిక్కు తోచని స్థితిలో ఉండగా దాతల సహకారంతో ఆర్థిక సహాయం అందించిన ఎస్ ఆర్ ఎస్ యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్. ఎస్ ఆర్ ఎస్ యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ నిరుపేద మృతుని కుటుంబానికి ముందుండి ఎవరైనా దాతలు మంచి మనసు చేసుకుని తమకు తోచిన సహాయాన్ని అందించండంటూ గురువారం సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా కొంతమంది దాతల సహకారంతో మృతుని దహన ఖర్చుల నిమిత్తం అత్యవసర 6500 రూ.లు ఆర్థిక సహాయాన్ని యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్, చింతలమానేపల్లి ఏఎస్ఐ రాథోడ్ మను కుటుంబ సభ్యులకు అందించారు. ఇంకా ఎవరైనా దాతలు ఆర్థిక సహాయాన్ని అందించిన రూపాయలు దినకర్మ రోజున మృతుని



కుటుంబానికి అందించడం జరుగుతుందనీ అందరూ తమకు తోచిన సహాయాన్ని అందించాలని కోరారు. ఎస్ ఆర్ ఎస్ యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ మంచి మనసుకు గ్రామస్తులు మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కార్యదర్శి కావుడే సాయి కిరణ్, సభ్యులు నాగరాజ్, మాలి సంఘం నాయకులు కొట్రంగి శంకర్, ధనుంజయ్, గణేష్, చంద్రు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారి పై నకిలీ ఎస్సీ సర్టిఫికెట్ ఆరోపణలు

### - ఆ అధికారి పై విచారణ జరిపించాలని - కెవిపిఎస్, డివైఎఫ్ఐ సంఘాల డిమాండ్ - జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న (డిఏఓ.) రావూరి శ్రీనివాస్ నకిలీ ఎస్సీ సర్టిఫికెట్‌తో ఉద్యోగం పొందారని అనేక ఆరోపణలు వస్తున్న క్రమంలో కెవిపిఎస్ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆ అధికారిపై విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రకాశం జిల్లాకు చెందిన వ్యక్తి కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయ అధికారిగా (డిఏఓ.) విధులు నిర్వహిస్తున్నారు. అయితే తాను ఎస్సీ అని ఉన్నత అధికారులను నమ్మించి ప్రభుత్వ యంత్రాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని అతని కులం పేరు ఎక్కడ ప్రస్తావించకుండా చాలా రహస్యంగా గోప్యంగా ఉంచుతూ తన అసలు కులం బయటపడకుండా కప్పిపుచ్చుతున్నారని నకిలీ ఎస్సీగా చలమణి అవుతూ తన కిందిస్థాయి అధికారులను ఎస్సీ కులం పేరుతో దుర్భాషలాడుతున్నారని విన్నవించారు. అయితే తాను హరిజన ఎస్సీ అంటూ రాష్ట్రంలో ఉన్న అధికారులను తప్పుతోవ పట్టిస్తున్నాడు. సదురు అధికారి ఒకే చోట పది సంవత్సరాల పైగా విధులు నిర్వహిస్తూ ఎప్పుడు కూడా తన విధుల్లో భాగంగా ఫీల్డ్ విజిట్‌కి వెళ్ళిన దాఖలాలు లేవు పైగా క్రింది స్థాయి పనిచేసే ఉద్యోగులపై తన పెత్తనం చెల్లాయిస్తూ వ ా న ి క ం గా భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఆ అధికారిపై పూర్తి విచారణ జరిపించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వాటితోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు.

జిల్లా కలెక్టర్ స్పందిస్తూ తక్షణమే అధికారిపై విచారణ జరిపిస్తామని విచారణ తేలిన దానిపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్, గోడిసెల కార్తీక్ , డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి శ్రావణి , దుర్గం నిఖిల్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు జాడి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ పాఠశాలలు అందని బిల్లులు..!!

**-పనులు పూర్తయిన రాని పైకం**
**-కష్టాలలో మహిళా సంఘ సభ్యురాలు**



**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలా తోపాటు గిరిజన ఉన్నత పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించి ఆదర్శంగా తీర్చిదిద్ది రాష్ట్రంలో ఉన్న విద్యార్థులకు నాణ్యమైన వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని కృత నిశ్చయం మరోవైపు మహిళలను ఆర్థిక స్వావలంబన వైపు అడుగులు వేయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళా సంఘ సభ్యురాళ్లకు పనులను అప్పజెప్పింది. ఇందులో భాగంగా తిర్యాణి మండలంలో 27 విలేజ్ ఆర్గనైజేషన్ కమిటీలు ఉండగా అందులోని కొంతమంది మహిళ అధ్యక్షురాలు, సభ్యురాలు, మహిళా సంఘ సభ్యురాలు గత విద్యా సంవత్సరంలో ఆదర్శ పాఠశాల పనులను పూర్తి చేశారు. పూర్తి చేసినప్పటి నుండి 70% వరకు బిల్లులు అందగా ఇంకా మిగత బిల్లులు ప్రభుత్వం దగ్గర ఉండిపోయాయి. దీంతో మహిళా సంఘ సభ్యురాళ్లకు అప్పు తెచ్చిన జాగలో వడ్డీలు పెరిగి ఆర్థికంగా వెనుకబడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు పూర్తయిన తర్వాత బిల్లులు ఆపడం వెనుక ఆంతర్యం ఏమిటో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి మహిళా సంఘాల సభ్యురాళ్లకు మిగతా బిల్లులను అందజేస్తే ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### మిగతా బిల్లును చెల్లించి ఆదుకోవాలి ..... వేద్మ కమల విలేజ్ ఆర్గనైజేషన్ కమిటీ అధ్యక్షురాలు మహిళా సంఘం సభ్యురాలు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శ పాఠశాలలా పనులు అప్పజెప్పిన నుండి విలేజ్ ఆర్గనైజేషన్ కమిటీ అధ్యక్షురాలుగా ఉన్న నేను కన్నపల్లి, విజయనగరం, బోరింగ్ గూడా,లింగి గూడ అమ్మ ఆదర్శ పాఠశాలకు సంబంధించి గత విద్యా సంవత్సరంలో 100% పనులు పూర్తి చేశాం కానీ ఇప్పటివరకు మాకు 70% మాత్రమే బిల్లును రాగా ఇంకా రావాల్సిన బిల్లు కోసం ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నాం. ఆయన అధికారులు స్పందించడం లేదు భూభారతి కార్యక్రమంలో భాగంగా తిర్యాణి మండల కేంద్రానికి వచ్చిన జిల్లా కలెక్టర్ కూడా వినతి పత్రం అందించాం కానీ ఎలాంటి ప్రయోజనం లేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మిగతా బిల్లులను అందజేస్తే ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది దయచేసి మిగతా బిల్లును అందించాల్సిందిగా కోరుచున్నారు.

### జిల్లాలో 18 వేల 978 మంది రైతుల ఖాతాలలో

# 174 కోట్ల రూపాయల జమ

### - జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల,మే 22, సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 318 కేంద్రాలు ద్వారా 18 వేల 978 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 41 వేల 266 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 174 కోట్ల 11 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసిన 107 కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు 1 వేయి 500 మంది సిబ్బంది, హమాలీలు యజ్ఞంలా పని చేస్తున్నారని, నిత్యం 4 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 358 లారీల ద్వారా 6 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కరీంనగర్లోని 68 మిల్లులకు, పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 20 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 5 కోట్ల రూపాయల నుండి 8 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం (తేది: 21-05-2024 నాటి వరకు) కంటే ఈసారి 30 శాతం అధికంగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్., గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.

### తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం : ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**జన్నారం, మే 22, సూర్య మేజర్ న్యూస్ :** తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు ఎవరు కంగారు పడవలసిన అవసరం లేదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం కురిసిన వర్షంతో జన్నారం మండల కేంద్రంలో గల మార్కెట్ యార్డులో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సాయంత్రం ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వివరాలను స్థానిక ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి ద్వారా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొజ్జు పటేల్ మాట్లాడుతూ అధిక తూకాలు వేయడం, తక్కువ ధరలకు కొనుగోలు చేయడం వంటి పరిస్థితులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా అధికారులు చూడాలన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, జిల్లా మండల నాయకులు సయ్యద్ ఇసాక్, మేకల మాణిక్యం, దుమాళ్ల రమేష్, మామిడిపల్లి ఇందయ్య, మౌలానా, ముత్యం సతీష్, ముత్యం రాజన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పొనకల్ సహకార సంఘం చైర్మన్ అల్లం రవి, నందు నాయక్, బీనవేని గంగన్న యాదవ్, వ్యవసాయ అధికారిణి కస్తూరి సంగీత, వ్యవసాయ విస్తీర్ణాధికారి త్రిసంధ్య తదితరులున్నారు.



### తపాలాపూర్ లో 97.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు : ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి



**జన్నారం, మే 22, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండలంలో బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం తో మండల ప్రజలు కొద్దిపాటి ఇబ్బందులకు గురయ్యారని, రాష్ట్రంలోనే తపాలాపూర్ గ్రామంలో 97.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు గురువారం ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోనే జన్నారం మండలంలోని తపాలాపూర్ లో అధిక శాతం వర్షపాతం నమోదు కావడంతో మునుముందు రోజుల్లో సైతం మరింత వర్షపాతం తిరిగే అవకాశం ఉందని తెలిపారు. మరో మూడు రోజులపాటు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అధికారులు ప్రకటించారని మండల ప్రజలు ఈ విషయాన్ని గుర్తుంచుకొని బయట తిరగకుండా ఇండ్ల వద్దనే ఉండాలన్నారు. వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద, కరెంటు స్తంభాల వద్ద ఉండకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు.

## చికిత్సపొందుతూ వివాహిత మృతి

**లక్షెట్టిపేట, మే 22, సూర్య మేజర్ న్యూస్:**

మున్సిపాలిటీ లోని మోదెల గ్రామంకు చెందిన ఎలగతి శ్రీలత (29) అనే వివాహిత గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందిందని ఎస్సై సురేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతురాలి భర్త సురేష్, కూతురు ఆద్యశ్రీ (6), కొడుకు మహన్స్ (3) అనే. ఇద్దరు పిల్లలు ఉన్నారు. కూతురు ఆద్యశ్రీ కి చిన్నతనం నుండి అనారోగ్యంగా ఉండటం ఆసుపత్రుల్లో తిరిగి మందులు వాడిన నయం కాకపోవడం తో ఇల్లు మార్చాలని వేరే కాపురం పెడదామని భర్తను కోరేది. అది కుదరక పోవడంతో మనస్తాపం చెంది ఈనెల 19వ తారీకున ఇంట్లో గడ్డి మందు తాగిందన్నారు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించి చికిత్స చేపించగా కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స చికిత్స పొందుతూ మృతి చెందిందన్నారు. మృతురాలి తండ్రి సందేల మల్లయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సురేష్ తెలిపారు.

# రైతులు అధైర్య పడవద్దు

**దస్తురాబాద్, మే 23 సూర్య మేజర్ న్యూస్ :**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సూచించారు. గురువారం మండలంలోని రేవోజిపేట బుట్టాపూర్ దస్తురాబాద్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు వలన కొనుగోలు కేంద్రాల్లోని తడిసిన వరి ధాన్యాన్ని ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులందరు ధైర్యంగా ఉండాలని రైతులకు భరోసా ఇచ్చారు.కొన్ని కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసేందుకు కూడా వర్షం సహకారం ఇచ్చటం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించేందుకు సంబంధిత యంత్రంగాన్ని అప్రమత్తం చేశామని వర్షం తగ్గాక తూకం వేసిన ధాన్యాన్ని వేసినట్లే రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ విశ్వాంబర్ పి ఎస్ సి చైర్మన్ రామడుగు శైలజ రమేష్ రావు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



### శ్రీ కృష్ణవేణి స్కూల్లో సమ్మర్ క్యాంపు

**నస్పూర్, మే 22, సూర్య మేజర్ న్యూస్:**



నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్ లోని శ్రీకృష్ణవేణి హై స్కూల్లో ఉచిత సమ్మర్ క్యాంపును గ ు ర ు వా ర ం పా ఠ శా ల ప్రధానోపాధ్యాయుడు బత్తిని దేవన్న ప్రారంభించి మాట్లాడుతూ 5 సంవత్సరాల వయసు నుండి 15 సంవత్సరాల వయసు కలిగిన బాల బాలికల కోసం ఈ నెల 22వ తారీఖు నుండి 31వ తారీఖు వరకు ప్రత్యేక ఉచిత సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నమని అన్నారు. ఈ సమ్మర్ క్యాంపులో కరాటే, యోగా, పబ్లిక్ స్పీకింగ్, కంప్యూటర్ నాలెడ్జ్, క్లే పోటరీ వంటి పాఠ్యేతర కార్యకలాపాలు ఉంటాయని అన్నారు. విద్యార్థులకు కరాటే, యోగా శారీరక ధైర్యం, మానసిక ఓర్పు పెంచుతాయిఅని,ఇవి విద్యార్థులకు బౌద్ధిక స్థితి సమతుల్యతను అందిస్తూ, వారిని ఒత్తిడిని అధిగమించేలా చేయగలవని అన్నారు.



# పట్టణాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు తగిన తక్షణ చర్యలు చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ మే 22, సూర్య మేజర్ న్యూస్.**

నిర్మల్ పట్టణాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టణ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి అభివృద్ధి అంశాలపై ఆమె సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణంలోని ప్రధాన కూడళ్లను సుందరీకరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజ్ వంటి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ట్యాంకుల అభివృద్ధి, వీధి లైట్ల ఏర్పాటు, రోడ్ల విస్తరణకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్పష్టంచేశారు.జూన్ 30లోపు గృహ,వాణిజ్య పన్నుల వసూలు వంద శాతాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని ఆదేశించారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వార్డులో పారిశుద్ధ్య, డ్రై డే కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా దోమల నియంత్రణకు అవసరమైన ఫాగింగ్ మిషన్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. వీధి వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా మార్కెట్ ప్రాంతాల్లో తగిన సదుపాయాలు కల్పించాలన్నారు. ముఖ్య కూడళ్ల వద్ద వ్యర్థాలను పారవేయకుండా డస్ట్‌బిన్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పట్టణ అభివృద్ధికి కృషి చేయాలనీ సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్ రాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోధనా నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలి

## - ఆర్జేడీ సత్యనారాయణ

**దస్తురాబాద్, మే 22 సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ ఉపాధ్యాయులందరూ తమ బోధన నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకోవాలని విద్యాశాఖ వరంగల్ ఆర్జేడీ కె.సత్య నారాయణరెడ్డి కోరారు.గురువారం మున్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణకు హాజరై, ప్రత్యక్షంగా పరిశీలించి మాట్లాడారు. అయిదు రోజులపాటు జరగనున్న తరగతులకు ప్రతి ఒక్కరూ తప్పక హాజరుకావాలని సూచించారు. నిత్య విద్యార్థుల్లా ప్రస్తుత కాలానికి అనుగుణంగా బోధనలో మార్పులు చేసుకోవాలని చెప్పారు. డీఆర్పీలు చెప్పేవాటిని ఆలకించి, అమలుచే యాలని సూచించారు.ఇందులో మండల విద్యాధికారి గంగాధర్, ఉపాధ్యాయులు, సి ఆర్ పి లు, ఈ ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్

## - వర్షాకాలంలో తలెత్తే సమస్యలకు నిర్మల్ పోలీస్ శాఖ సన్నద్ధత

## - జిల్లా ఎస్పి డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ మే 22, సూర్య మేజర్ న్యూస్.**

రాబోవు వర్షాల ప్రభావంతో జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా, పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు నిమిత్తం ఈ రోజు జిల్లా ఎస్పి డా.జి.జానకి షర్మిల సాయుద దళ ముఖ్య కార్యాలయం లో గల ఫ్లడ్ రిలీఫ్ కొరకు ఉంచిన సామగ్రిని తనిఖి చేయటం జరిగింది. జిల్లాలో భారీ వర్షాల కారణంగా కడెం, స్వర్ణ, గడ్డన్న ప్రాజెక్టులు దాదాపు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరు కునే అవకాశం ఉంటుంది.గత సవత్సరం గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండుకుండలా మారాయి . భారీ



వర్షాలతో జిల్లాలని లోతట్టు ప్రాంతాలు జలమయం అయినపుడు వారిని కాపాడేందుకు జిల్లాలో ఎయిర్ బోర్ట్స్, లైవ్ జాకెట్స్, ట్యూబ్స్ మరియు రోప్ అన్నిటిని సిద్ధం చేయటం జరిగింది. జిల్లాలో అనుకోని విపత్తులు ఏర్పడినప్పుడు ప్రాణహాని కలవకుండా వారిని సులువుగా కాపాడటం కోసం అన్ని చర్యలు తీసుకోవటం కోసం ముందస్తుగా సంబంధిత అధికారులతో తనిఖీ నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... నిర్మల్ జిల్లాలో అతి భారీ వర్షాల వల్ల వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు ఎయిర్ బోర్ట్స్, లైవ్ జాకెట్స్, ట్యూబ్స్ మరియు రోప్ వస్తువులు పోలీస్ శాఖ వారికి చాలా అవసరం కాబట్టి అట్టి వాటిపై ఈ నెలలో పోలీస్ సిబ్బందికి నిష్ణాతుల చేత శిక్షణ ఇవ్వటం జరుగును అని చెప్పారు. గతంలో 70 మందికి శిక్షణ ఇవ్వటం జరిగింది. జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెల్పినారు. వివిధ ప్రాంతాలలో చిక్కుకున్న వారిని పోలీస్ వారు వారి ప్రాణాన్ని పణంగా పెట్టి రోప్ తో, లైవ్ జాకెట్ తో రిస్క్ చేసి కాపాడటం కోసం ఈ శిక్షణ ఎంతో అవసరం అని సూచించారు. మన వద్ద ఉన్న ఎయిర్ బోర్ట్స్ సులువుగా, సిబ్బందికి కష్టం కలగకుండా వారిని కాపాడవచ్చును అన్నారు. గత సవత్సరం వచ్చిన వరదల నష్టాలను దృష్టిలో ఉంచుకుని మరియు రాబోవు వర్షాల దృష్ట్యా అందరు పోలీసు అధికారులు సమాయత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రాంనిరంజన్, రమేష్, అర్.ఎస్.ఐ లు రవి కుమార్ , రాజ శేఖర్, సాయి కృష్ణ, స్పెషల్ పార్టీ సిబ్బంది మరియు శివంగి టీం తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం.. కడు రమణీయం

# శ్రీ సీతారాముల కళ్యాణం

## - పాల్గొన్న శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి





**మందమర్రి, మే 22, సూర్య మేజర్ న్యూస్.**

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మందమర్రి పట్టణంలోని శ్రీ పంచముఖి హనుమాన్ దేవాలయం రజితోత్సవ వేడుకలను త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణలో శ్రీ సీతారాముల కమనీయంగా జరిపించారు. గత ఆరు రోజులుగా కొనసాగుతున్న మహా పూర్ణాహుతి సంపూర్ణం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ కాంత్ చార్యుల నేతృత్వంలో రజతోత్సవ వేడుకలలో భాగంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ





కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సిరి కళ్యాణపు బొట్టును పెట్టీ.. మణి బాసికమును నుదుటన కట్టి.. పారణిని పాదాలకు పెట్టీ.. పెళ్లి కూతురై వెలసిన సీతమ్మ తల్లిని.. సంపంగి నూనెను కురులకు దువ్వి.. సొంపుగా కస్తూరి నామము దీర్చి.. చెంపజవాజి చుక్కను పెట్టీ.. పెళ్లి కొడుకై వెలసిన రామయ్య తండ్రిని.. రెండు కన్నులు చాలవేమో అనిపించే విధంగా జరిగిన వేడుకలను ప్రత్యక్షంగా తిలకించేందుకు భక్తులు భారీగా హాజరయ్యారు. మిథిలా మైదానంలో సుందరంగా ముస్తాబైన మండపంలో కళ్యాణోత్సవాన్ని గురువారం చిన్న జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ దేవానంద రామానుజ స్వామి 108 అనుభవజ్ఞులైన వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ శ్రీ సీతారాముల పట్టాభిషేకం కళ్యాణ మహోత్సవ ఘట్టాలను కనుల పండుగలా నిర్వహించారు. కళ్యాణ వేడుకలను 5 వేలకు పైగా భక్తులు తిలకించారు.అనంతరం అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి ఆ సీతా రామాంజనేయ కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా ఆరు రోజులుగా జరిగిన వేడుకల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సర్కిల్ సిఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ల ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యాజ్ఞికులు సముద్రాల శ్రీనివాస చార్యులు, అనంతచారీ, కుమారాచార్యులు, డింగరి కృష్ణ చైతన్య చార్యులు, శ్రీకాంతా చార్యులు, నవీన్ చార్యులు, నరసింహ చార్యులు, సింగరేణి డైరెక్టర్ ఈఅండ్ఎం, సోలార్ ఎనర్జీ డైరెక్టర్లు, ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ దంపతులు, ఆలయ ధర్మకర్త కీర్తిశేషులు కల్వకుంట్ల సురేందర్ రావు కుటుంబ సభ్యులు, సీఐ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్,ఆలయ కమిటీ సభ్యులు నలువల సమ్మయ్య యాదవ్, శంకర్ రావు,హనుమాన్ దీక్ష స్వాములు, మహిళాసేవాసభ్యులు తదితరులు పాల్గొన్నారు.